

పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ జానకి కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### సురక్షా గణపతికి పూజలు నిర్వహించిన ఎస్పీ డి. జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు సురక్షా వినాయక విగ్రహం వద్ద కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలుపెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత సంతోషాన్ని కలిగిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారని, ఇదే రీతిలో నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.


# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# కోయిల్‌సాగర్ జలకళ..

- ప్రాజెక్టుకు పెరిగిన వరద ఉధృతి
- 5 షెట్టర్లు తెరిచి దిగువకు నీటి విడుదల
- కొనసాగుతున్న కోయిలకొండ,అంకిళ్ళ వాగుల ప్రవాహం
- 31.8 ఫీట్లకు చేరిన నీటి నిల్వ



కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లు తెరిచిన దృశ్యం

**దేవరకద్ర,సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** వర్షం కురవడంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు ఆదివారం వరద ఉధృతి మళ్లీ బాగా పెరిగింది.దీంతో ప్రాజెక్టు 5 షెట్టర్లను ఫీటు ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి.అందులో 5 షెట్టర్లను తెరిచారు.అయితే ముందు జాగ్రత్తగా ఈ నెల1న ప్రాజెక్టు 11 షెట్టర్లను తెరిచారు. రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి తగ్గినట్లే తగ్గి మళ్ళీ పెరిగింది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 31.8 ఫీట్లకు వచ్చి చేరింది.వర్షం కురవడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ,కోయిలకొండ పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరడం ప్రారంభమైంది. దీంతో ప్రాజెక్టులో నీటి స్థోమత పెరిగింది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరడంతో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్లు తెరవడంతో బండర్‌పల్లి వాగు ఉధృతి కూడ పెరిగింది.బండర్‌పల్లి వద్ద అంతర్జాతీయ రహదారి పై ఉన్న పాత వంతెనను చెక్‌డ్యాంగా మార్చారు. అంతేగాకుండా ఈ వాగు పై పలు చెక్‌డ్యాంలను నిర్మించారు. దీంతో వాగు పరిసరగ్రామాలలో భూగర్భజాలలు బాగా పెరిగాయి. వాగు పరిసరాలలో దాదాపు 20 గ్రామాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలోని దేవరకద్ర,చిన్నచింతకుంట,నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండలాలలో ప్రాజెక్టు పరిదిలోకి వస్తాయి. దీంతో ఈ గ్రామాలలో వాగు ప్రభావం బాగా కనిపించింది.

# ప్రమాద భరితంగా.. వంతెనలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు..

**వెల్దండ, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** మండలంలో కురిసిన వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని గానుగట్టుతాండ, బొల్లంపల్లి, భైరాపూర్ వాగులు కల్వర్టులపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజల రాకపోకలు బంద్ అయ్యాయి. ఆమనగల్లు సురసముద్రం చెరువు అలుగు పారడంతో పాటు తలకొండపల్లి మండలంలో చెరువులకు గండ్లు పడటంతో ఉధృతంగా నీరు దిగువకు రావడంతో గానుగట్టుతాండ వద్ద ఉన్న బ్రిడ్జి ఇప్పటికే ప్రమాదకరంగా మారడంతో భారీ ఎత్తున నీరు రావడంతో ప్రజలు వాగును దాటలేకపోతున్నారు. బ్రిడ్జి పూర్తిగా కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. అదే విధంగా బొల్లంపల్లి పెద్ద చెరువు నిండి అలుగుపారి దిగువనున్న భైరాపూర్ గుండా వాగు పారడంతో చారకొండ-వెల్దండ మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తమై తహసీల్దార్ రవికుమార్, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తిలు అలుగు పారుతున్న చెరువుల వద్దకు వెళ్లి రాకపోకలను బంద్ చేయించి కంచె వేసి ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేశారు. మండలంలో 112 చెరువులు, కుంటలు ఉనా న్నయి. బొల్లంపల్లి పెద్ద చెరు వు, మైసమ్మ పల్గుతాండ చెరువులు 50 శాతం నిండగా, మిగిలిన చెరువుల్లో, కుం టల్లో కొద్దిపాటి నీరు వచ్చి చేరింది. భైరా పూర్ వాగు 2022లో ఉధృతంగా సాగడంతో కల్వర్టు కొట్టుకొనిపోవడంతో తాత్కాలికంగా గూనలు ఏర్పాటు చేసి కల్వర్టు నిర్మాణం చేపట్టారు. ఇప్పుడు కూడా బొల్లంపల్లి పెద్ద చెరువు ఏర్పడటంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గూనలు కొట్టుకొని పోయేపరిస్థితి ఉన్నందున అధికారులు పరిశీలించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.



భైరాపూర్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

## కుంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



దెబ్బతిన్న కుంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** కల్వ కుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో శనివారం భారీ వర్షాలకు తెగిన కుంటలను, చెరువులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. అదే విధంగా పడకల్ గ్రామంలో తెగిన వీరన్న చెరువు, కుంటలను పరిశీలించి మరమ్మత్తులు మరమ్మత్తులను త్వరితగతిన చేపట్టాలని ఇరిగేషన్ డీఈ, ఏఈ అధికారులకు మరమ్మత్తులు చేయాలని పోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## బాలానగర్ - ఉడిత్యాల రోడ్డుపై తెగిన కల్వర్టు నిలిచిపోయిన రాకపోకలు



అలుగు పారుతున్న దృశ్యం

**బాలానగర్,సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రం నుంచి ఉడిత్యాలకు వెళ్లే బిటి రోడ్డుపై శనివారం రాత్రి ఆదివారం తెల్లవారుజామున కురిసిన భారీవర్షానికి పెద్ద ఎత్తున వర్షపునీరు చెరువు నుండి అలుగుపారడంతో రోడ్డు తెగిపోయింది.ఇటీవలఅలుగులో మరమ్మతులు చేసి బిటిరోడ్డు నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. అయితే భారీ వర్షంతో పనులకు ఆటంకం కలిగింది. దీంతో భారీ వరద ధాటికి రోడ్డు ముద్దయి చెరువు అలుగుపై నుంచి ఉడిత్యాలకు వెళ్తున్న బిటి రోడ్డు కల్వర్టుపై భారీ వరద నీరు ప్రవహించడంతో తెగిపోయింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు ప్రత్యామ్నయంగా మోతి ఘనపూర్ నుంచి సూరారం మీదుగా ఉడిత్యాల, వీరన్నపల్లి, నవాబ్‌పేట మండలంలోని వివిధ గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వం వెంటనే స్పందించి ముద్దయ్య చెరువు అలుగుపై బ్రిడ్జిని నిర్మించి రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సాతర్ల బ్రిడ్జిపై రాకపోకలు బంద్



వర్షాలకు కోతకు గురైన సాతర్ల బ్రిడ్జి పక్కన వేసిన డైవర్షన్ రోడ్డు

**ఇటిక్యాల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సాతర్ల గ్రామం సమీపంలో నిర్మించిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేసి ప్రయాణికులకు ప్రజలకు రాకపోకలు కల్పించాలని ఏఐటియూసీ కార్మిక జిల్లా కోశాధికారి ఆశన్న గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. సాతర్ల గ్రామ సమీపంలో ఉన్న గుట్టల వాగుపై బ్రిడ్జి పనులు ప్రారంభించిన పనులు అసంపూర్తిగా ఉండటంతో వర్షాలు వచ్చిన సమయంలో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అలాగే వావిలాల శాంతినగర్ ఆర్టీసీ బస్సు వెళ్లేందుకు కూడా వర్షం వచ్చిన సమయంలో నిలిచిపోతుందని బ్రిడ్జి పక్కన సర్వీస్ రోడ్డు వేసిన భారీ వర్షం కారణంగా వాగు ఉధృతంగా ప్రవహించిన సమయంలో రోడ్డు వేసిన భారీ వర్షం కారణంగా వాగు ఉధృతంగా ప్రవహించిన సమయంలో రోడ్డు డైవర్షన్ కోసం వేసిన రోడ్డు కూడా కోతకు గురవుతుందని సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి రాకపోకలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రహదారిపై ఐజ,వడ్డేపల్లి,రాజోలి మండలాలకు సంబంధించిన ప్రజలు నిత్యం ప్రయాణిస్తున్నారని వర్షాలు వచ్చిన సమయంలో బ్రిడ్జి నిర్మాణం పనులు పెండింగ్ ఉండటం వల్ల అలాగే పక్కన వేసినా డైవర్షన్ రోడ్డు కోతకు గురి కావడం వల్ల ప్రయాణం చేయడానికి అవస్థలు పడుతున్నారని వర్షం వచ్చి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో ఎక్కడికక్కడే అటువైపు ఇటువైపు వాహనాలు నలిచిపోయి వాగు వరద తగ్గిన తర్వాత ప్రయాణించాల్సి వస్తుందని బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గుట్టల వాగు దగ్గర నిరసన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిమప్ప, పురుషోత్తం ఆచారి,ఏకోపు,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



సాతర్ల గ్రామ బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటియూసి నాయకులు

# విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండాలి

- నాగర్‌కర్నూల్ ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో గణనాథుడి పూజలో పాల్గొని వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ గైక్వాడ్ వైభవ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకొని పోలీసుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు 9 రోజుల పాటు గణనాథుడిని కొలువాలన్నారు. విఘ్నాలు తొలగి జిల్లా వాసులందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఎస్పీ కోరారు. అనంతరం జిల్లా ప్రజలకు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజారి స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు ఉండ్రాళ్ల పాయసాన్ని అందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్, డీఎస్పీ బుర్రి శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఆర్ఐ జగన్, రాఘవరావు, ఎస్ఐ గోవర్ధన్, ఆర్ఎస్ఐ కళ్యాణ్, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ

# ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి..

- విఘ్నాలు తొలగి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి
- మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్



వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ విజయేంద్రబోయి, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** జిల్లా ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా, ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శనివారం ఆమె సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ఆవరణలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడు విఘ్నాలన్నీ తొలగించి జిల్లా ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు వినాయక ఉత్స వాలను సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి యువత జాగ్రత్తగా జిల్లా వ్యాప్తంగా వినాయక ఉత్స వాలను జరుపుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కలెక్టరేట్ ఏఓ శంకర్, టిజెఏసి ఛైర్మన్, టిఎంజిఓ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, జిల్లా -మిగతా3లో..

# విద్యాభివృద్ధికి కృషి చేస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- మస్తిపూర్‌లో పాఠశాల భవనం ప్రారంభోత్సవం
- హాజరైన ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, జీఎంఆర్, అనిరుధ్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

అమరచింత, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం అమరచింత మండలంలోని మస్తీపూర్ గ్రామంలో కోటి పదిలక్షల నిధులతో నిర్మించిన జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల భవనాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,పాలమూరు ఎంపీ డీకే అరుణ ,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గుర్నాథరెడ్డి, పిసిసి కల్లుగీత సెల్ రాష్ట్ర ఛైర్మన్ కేశం నాగరాజు గౌడ్‌తో కలిసి పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం కోసం వేసవి సెలవులో ముందుగా విద్యాభివృద్ధికి నిధులు కేటాయించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులలో మక్తల్ నియోజకవర్గంలో ని ఏడు మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం 30 శాతం నిధులను విద్యకు కేటాయిస్తానని ఆయన అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 24 వేల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల ను మోసం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ ద్వారా 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. పాలమూరు ఎంపీ, డీకే అరుణ మాట్లాడుతూ, దేశంలో ప్రతి ఒక్కరికి విద్య అందే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎడ్యుకేషన్ పాలసీ అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. పార్లమెంటు పరిధిలోని పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆమె అన్నారు. అనంతరం మస్తీపూర్ గ్రామానికి చెందిన ఇంటలిజెన్సీ ఐజి రమేష్ రెడ్డి సహకారంతో గ్రామంలో పాఠశాల భవనం ఏర్పాటు చేయడం వల్ల ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.



పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అరుణ, చిత్రంలో ఎమ్మెల్యేలు శ్రీహరి, పర్ణికారెడ్డి

# నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

## ఖానాపురంలో ఎంపీ డీకె అరుణమ్మ పర్యటన

ఆత్మకూర్,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి రైతులను ఆదుకుంటామని మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకె అరుణమ్మ వెల్లడించారు. ఆదివారం రోజు ఆత్మకూర్ మండలంలోని ఖానాపురం గ్రామంలో వరదల్లో నష్టపోయిన రైతులకు పరామర్శించి నష్టపోయిన వారి పొలాలను ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ -మిగతా4లో..



నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఎంపీ అరుణమ్మ

## గిరిజన సంప్రదాయాలకు ప్రతీక తీజ్

### అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

లింగాల, సెప్టెంబరు 08 ప్రభాతవార్త : గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండగని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లింగాల మండల కేంద్రంలోని తీజ్ ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ పండగ వేడుకకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకునే పండగ తీజ్ పండగ అన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం డప్పు, వాయిద్యాల మధ్య మొలకల బుట్టలతో ఊరేగింపు చేస్తున్న గిరిజన యువతులు, మహిళలతో నృత్యం చేశారు. అనంతరం తీజ్ ఉత్స వ కమిటి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అంతకు ముందు బొడ్రాయి దేవత పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తీజ్ ఉత్స వ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగోడ్ల రాజు, పూజారి వెంకటయ్య, నాగేశ్వరరావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు

## చిన్నోనిపల్లి గ్రామస్తులను కాపాడుకుంటా..

- మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** చిన్నోనిపల్లి గ్రామం ముంపునకు గురి కావడంతో అకాల వర్షం రావడంతో గ్రామంలో ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలు నివసించడానికి ఇబ్బందిగా ఉంది 5 సందర్భంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిన్నోనిపల్లి గ్రామాన్ని సందర్శించి జరిగింది. చిన్నోనిపల్లి గ్రామస్తులకు 250 మందికి రేపు 7500 రూపాయలు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి ఇల్లులు ఖాళీ చేసిన సందర్భంగా రవాణా ఖర్చుల కొరకు మాత్రమే ప్రభుత్వ నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చిన్నోనిపల్లి గ్రామస్తులను గతంలో కూడా చెప్పడం జరిగిందన్నారు. రిజర్వాయర్లు ఇబ్బంది -మిగతా4లో..

## వైభవంగా భగవాన్ శ్రీ సత్యసాయి వ్రతాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 99వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి రోజు భక్తుల ఇండ్లలో భగవాన్ శ్రీ సత్యసాయి వ్రతాలు శాస్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణల మధ్య నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో గత 4 రోజులుగా సత్యసాయి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సత్యసాయి దేవాలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ వేదమంత్రలతో శాస్రోక్తంగా గణపతి పూజ, గౌరీపూజ, బాబా వారీ ఆహ్వానం, పంచామృత అభిషేకం, పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి వ్రతం నిర్వహించడంతో గోచారరీత్య చేసిన భక్తులకు గురుబలం విశేషంగా ప్రాప్తిస్తుందన్నారు. మానసిక ప్రశాంతత చేకూరుతున్నట్లు తెలిపారు. పురుష సూక్తం ఆధారంగా సాయిభక్తులు స్వామి వారి వ్రత ఐదు కథలను ప్రత్యేకంగా వివరిస్తున్నారు. పుట్టపర్తిలో ప్రత్యేకంగా వేదపఠనం శిక్షణ పొందిన సాయిభక్తులు ప్రత్యేకంగా పూజలు, భజనలు, గీతాలపనను భక్తులల ఇండ్లలో చేస్తున్నా రు. అనంతరం మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాయిప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సాయి భక్తులు, వివిధ కన్వీనర్లు, భజన మండలి సభ్యులు, యువత, మహిళ సభ్యులు బాలవికాస్ చిన్నారులు తదితరులు ఉన్నారు.



సత్యసాయి వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

## ప్రతి ఒక్కరూ తమ గుండెను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి

**- విజయవంతంగా గుండె చికిత్స శిబిరం**

**- క్యాంప్ చైర్మన్ పసుల వెంకట్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ పితామహులు రాంరెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి చైర్మన్ కల్వకుర్తి ప్రశాంత్ నర్సింగ్ హోమ్ వ్యవస్థాపకులు డాక్టర్.వి.దామోదర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గుండె చికిత్స శిబిరాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డితో కలిసి క్యాంప్ చైర్మన్ పసువుల వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు తమ గుండెను భద్రపర్చుకోవాలని గుండె వ్యవస్థ బాగుంటేనే మనిషి ఆరోగ్యంగా ఉంటారని క్యాంప్ చైర్మన్ పసువుల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో 162 మంది 2డీ ఈసీహెచ్‌ఓ రక్తనమూనా పరీక్ష ఈసీజీ పరీక్షలు 122 మందికి పరీక్షలు చేసినట్లు క్యాంప్ చైర్మన్ వెంకట్‌రెడ్డి క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దునాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ విష్ణు, వాసురెడ్డి, జూలూరు రమేష్, జూలూరు లింగయ్య, కండేసత్యం, కొండల్‌రెడ్డి, బైరి కరుణాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మధు, లయన్స్‌క్లబ్ సభ్యులు సంపత్‌కుమార్, పీఆర్‌ఓ పాష తదితరులు ఉన్నారు.



గుండె చికిత్స శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## గణేశ్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి :ఎస్ఐ నాగన్న

**దేవరకద్ర, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** గణేశ్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దేవరకద్ర ఎస్ఐ నాగన్న సూచించారు. దేవరకద్ర పోస్టాఫీస్ వద్ద శనివారం రా త్రి కురుమయా దవుల అధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి పూజా కార్యక్రమంలో ఎస్ఐ నాగన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ నాగన్న ప్రసంగించారు. ఆనందోత్సాలమద్య, భక్తశ్రద్దలతో వేడుకలను అందరం జరుపుకొందామన్నారు. ఈ వేడుకలకు పోలీసుల సంపూర్ణ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రాంతీయ విభేదాలను పక్కకు పెట్టి దేవుడ్ని స్మరించుకొందామన్నారు. ఒకరికి ఇబ్బంది కలుగకుండా వేడుకలను జరుపుకొందామన్నారు. భక్తిని దృష్టిలో పెట్టుకొం దామన్నారు. ఈ విషయంలో దేవరకద్ర, కౌకుంట్లమ మండలాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నాగన్న కోరారు. ఈ కార్యక్రమంలో కురుమయాదవులు, యువకు లు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ నాగన్న

## అమరచింత అభివృద్ధి ఎమ్మెల్యే కృషి చేయాలి

**సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం**

**అమరచింత సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** అమరచింత లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, మూడోవార్డు కౌన్సిలర్ కే.విజయ రాములు కోరారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అమరచింతలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ, మండల కమిటీల నాయకులు ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కే.విజయ రాములు మాట్లాడారు. అమరచింతలో ఏరియా ఆసుపత్రి, ఎస్బిఐ బ్రాంచ్, మండల కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మకూరుకు వచ్చే ప్రతి ఆర్టీసీ బస్సు అమరచింత వరకు నడిపేలా చర్యలు తీసుకువాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, 4 వార్డులో మరగుదొడ్ల నిర్మాణం చేయాలన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని, ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేసి విద్యా సౌకర్యం కల్పించాలన్నారు. అమరచింత వీధుల్లో 11 కెవి విద్యుత్ లైన్లు తొలిగించాలని, పాత ఇనుప స్తంభాలను తీసేయాలన్నారు. భారీ వర్షాలకు పంట దెబ్బతిన్న రైతలకు నష్టపరిహారం ఇవ్వాలని, ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్, నాయకులు శ్యాంసుందర్, కుతుబ్, రవీందర్, రఘు, ఎర్రన్న, సౌలు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం

## హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** జడ్చర్ల మండల పరిధిలోని కోడ్గల్ గ్రామంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి 200మంది క్రీడాకారులు పాల్గొనగా 16మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి, 20 మంది ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి జిల్లాజట్టుకు శివప్రసాద్, నవనీత్, కార్తికేయన్‌రెడ్డి, రామాంజనేయులు, చరణ్, నిఖీశ్వర్, సిద్ధు, ప్రశాంత్, పవన్, విజయ్, రాంచరణ్, పి చరణ్‌తేజ్, మహేందర్, కార్తీక్, విఘ్నేష్, స్టాండ్ బై చరణ్ తేజ్, కిషన్, విశాల్, రవీందర్ ఎంపికయ్యారు. ఈనెల14,15వ తేదీల్లో వరంగల్ జిల్ల హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ పి శంకర్‌నాయక్, కోడ్గల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శంషద్ అలీ, పీఈటీ అశోక్, నాయకులు బాల్‌రాజు గౌడ్, రామస్వామి గౌడ్, సీనియర్ జాతీయ క్రీడాకారులు రోజ్, అభిలాష్, మహేశ్, శివ, శ్రీను అభినందించారు.



ఎంపికైన ఉమ్మడి జిల్లా జట్టు

## అదుపుతప్పి కారు బోల్తా ..

## నలుగురికి స్వల్ప గాయాలు



**పెబ్బేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో నేషనల్ హైవే రోడ్డు ఆదివారం ఉదయం కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సొంత గ్రామం కర్ణాటక రాష్ట్రం గుల్బార్గా అయితే కోస్గిలో ఫంక్షన్ ఉన్నందువల్ల ప్రయాణిస్తున్నట్టు వారు తెలియజేశారు. నిద్రమొబ్బులో ఈ ఘటన జరిగిందని సమాచారం పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ

**- శేషవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు**

**- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం**

**దేవరకద్ర, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అయితే విశేషదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరి నామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.



మన్యంకొండలో స్వామి వారికి హారతి ఇస్తున్న అళహరి రామకృష్ణ

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు శేషవా హనంపై శ్రీదేవి భూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వా మివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలిసభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 4వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

**చక్రపాణిని అరెస్టు చేసి, ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలి.. ముడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటి**

**కృష్ణ, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** గత నెల 18వ తేదీన ముడుమాల్ గ్రామంలోని దళితులను గుడిలోకి రానివ్వకుండా దళితుల పెల్లిన అడ్డుకుని అవమానపరిచిన పూజారి చక్రపాణిపై ఎఫ్ఐఆర్ నమోదై నేటికి దాదాపు 20రోజులు కావస్తున్నా కూడా పూజారి చక్రపాణిని పోలీసులు అరెస్టు చేయకపోవడాన్ని ఖండిస్తూ దళిత సంఘాల నాయకులు రిలే దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు ఆదివారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఏకకాలంలో పూజారి చక్రపాణి రెండు ప్రభుత్వ ఉద్యోగ జీత భత్యాలు పొందుతున్నాడని ముడుమాల్ దళిత న్యాయ పోరాట కమిటి నాయకులు సంబంధిత ఎంపిడిఓ, తహసిల్దార్‌లకు ఫిర్యాదు చేశారు. అయినా ఇంతవరకు చక్రపాణిపై ఏ చర్య తీసుకోకపోవడాన్ని నిరసన దీక్షలు ఉధృతం చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆయనపై చర్యలు తీసుకోకపోతే రిలే దీక్షలు ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే దీక్షకు టిఎస్ ఎమ్మార్పిఎస్, అంబేద్కర్ యువజన సంఘ మకతల్ నాయకులు హాజరై మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ముడుమాల్ దళిత న్యాయ కమిటీ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు పృథ్విరాజ్, కుల నిర్మూలన పోరాటసమితి జిల్లాప్రధాన కార్యదర్శి కృష్ణ మాదిగ, రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు జీర్గల్ నగేష్, టిఎస్ ఎమ్మార్పీ ఎస్ నాయకులు బొప్పల్లి వెంకటేష్, ఉజ్జెల్లిగణేష్, నారాయణ అంబేద్కర్ యువజన సంఘం కీలక సభ్యులు బండారి వెంకటేష్, బ్యాగరి శ్రీహరి, పుంజనూర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు రాము, ఎం.రాము, భీమేష్, నర్సింలు, మహేష్, ఎం.నర్సింలు, బి.నర్సింలు, ముడుమాల్ గ్రామస్తులు నాగప్ప, మారెప్ప, కృష్ణ, ఓబ్లేష్, లక్ష్మణ్, ముడుమాల్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తిమ్మప్ప, వి.మొగులప్ప, మహాదేవ్, మహెందర్, అంజప్ప, గోపాల్, మహేష్, జంభేష్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

## తన సొంత డబ్బులతో ఏడుగుట్టల తండా గ్రామసభ వేదిక నిర్మాణం

**బాలానగర్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని ఏడుగుట్టల తండా గ్రామ పంచాయతీలో తనసొంత డబ్బులతో (3.5 లక్షలతో) గ్రామసభా వేదిక (రచ్చకట్ట) నిర్మాణం చేయించిన తిరుమలగిరి మాజీ ఎంపిటిసి వెంకట్‌రామ్‌నాయక్ నిజంగా అభినందనీయులని పలువురు గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. శనివారం వినాయక చవితి సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ సభా వేదికను ఘనంగా ప్రారంభించారు. ఏడుగుట్టల తండా గ్రామ పెద్దలు, గ్రామ బంజారా యూత్ అసోసియేషన్ వారు కలిసి వెంకట్రాంనాయక్, కుటుంబ సభ్యులను శాలువాలు కప్పి సన్మానించారు. మాజీ ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి తిరుమలగిరి గ్రామ పంచాయతీకి, ఏడుగుట్టల తండా గ్రామ పంచాయతీకి, ఏడుగుట్టల తండా గ్రామ పంచాయతీకి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలైనా ముందుండి నిర్వహిస్తానని, గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. తన పదవీకాలంలో వచ్చిన నిధుల కంటే తాను అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించిన ఖర్చు ఎక్కువని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ చందునాయక్, రాంజీనాయక్, మాజీ సర్పంచ్ హన్మంతు నాయక్, శంకర్ నాయక్, డబ్లి, హన్మంతునాయక్, తిరుమలగిరి రాంజీనాయక్, మంగిలాల్ నాయక్, నరేష్, హతిరాం నాయక్ పాల్గొన్నారు.



గ్రామ సభా వేదికను ప్రారంభిస్తున్న దృశ్యం

## మన్యంకొండలో ముగిసిన శ్రావణమాస విశేషోత్సవ పూజలు

**దేవరకద్ర, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసం విశేషోత్సవం పూజలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా శాంతిహోమం ముగింపుసందర్భంగా పూర్ణాహుతి పూజా కార్యక్రమంతో శ్రావణమాసం విశేషోత్సవ పూజలు ముగిసాయి. గత నెల నెల 5 నుండి మన్యంకొండలో శ్రావణమహోత్సవ పూజలు ప్రారంభం అయ్యాయి. ప్రతి ఏడాది దేవస్తానంలో శ్రావణమహోత్సవ పూజలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ దేవస్థానంలో శ్రావణమాసం పూజలను ఘనంగా నిర్వహించారు. దాదాపు నెల రోజుల పాటు స్వామివారి సన్నిధిలో ఈ విశేషోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా దేవస్థానంలో ఉదయం శ్రీ లక్ష్మిసహస్రనామార్చనపూజ, మద్యాహ్నం విష్ణుసహస్రనామార్చన, హనుమద్దాసుల వారి భజన పారాయణం, శాంతి హోమం, సాయంత్రం శ్రీ వెంకటేశ్వరసహస్రనామార్చన, శ్రీ రామ సహస్రనామార్చన, భజన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకొన్నారు. కొంతమంది తలనీలాలు సమర్పించారు. దీంతో దేవస్థానం ప్రాంతం ప్రతి రోజు భక్తులతో కిటకిటలాడింది. విశేషమాసం సందర్భంగా మన్యంకొండలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారిని రకరకాల పూలు, వివిధ బంగారు ఆహరణాలతో సార్వాంగ సుందరంగా అలంకించి ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధానపూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, దేవస్థానం అర్చకులు, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న చైర్మెన్ మధుసూధన్‌కుమార్, రామకష్ణ

## మట్టి వినాయకుల ఏర్పాటులో ఆత్మకూర్ ఆదర్శం కావాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** మట్టి వినాయకుల ఏర్పాటులో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులు ఏర్పాటుచేసి ఆదర్శంగా నిలవాలని మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఆర్కే కాలనీవాసులు మటికట వినాయకుల ఏర్పాటులో ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం రోజు వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ఆర్కేకాలనీలో పూర్తిస్థాయిలో మట్టి వినాయకుని ఏర్పాటుచేసి ప్రతిష్టింపజేశారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఎలాంటి పాశ్చాత్య సంస్కృతి పోకడలు అవలంబించకుండా సంస్కృతి సంప్రదాయాల పద్ధతులలో వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లు కూడా చేసుకుంటామని ఆర్కే కాలనీవాసులు వెల్లడి స్తున్నారు. ఆర్కే కాలనీలో ఏర్పాటుచేసినటువంటి మట్టివినాయకుడి విగ్రహం ప్రతిష్టించిన అనంతరం వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదు రోజులపాటు కొనసాగుతున్న వినాయక చవితి ఉత్సవాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడమే కాకుండా ప్రతిరోజు అన్నదానాలు ఏర్పాటు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లుగా ఆర్కే కాలనీ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శివానందం జగదీశ్వర్ గౌడ్ తదితరులు ప్రభాత వార్తకు వెల్లడించారు. కాలుష్యాన్ని వారనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని ఏర్పాటుచేసేందుకు ముందుకురావాలని తద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించిన వారమవుతామని వారు విశ్వాసం ప్రకటించారు. ఐదురోజులపాటు అనంతరం కేరళరాష్ట్రానికి చెందిన ప్రత్యేకడప్పు వాయిద్యాలతో నిమజ్జన ఊరిగేంపు కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా మట్టి వినాయకుల ఏర్నాటు లక్ష్యంగా పట్టణంలో మట్టివినాయకుని ఏర్పాటుచేసి నాంది పథకాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. వినాయకులు ఏర్పాటులో కాలనీకిచెందిన కొండాపురం రాముచక్రధర్ అక్షర టెక్నో స్కూల్ అధినేత దామోదర్ తదితరులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మట్టి వినాయకుని ఏర్పాటుచేయడం శుభపరిణామణి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పరిశంసలు కురిపించారు.



ఆత్మకూరులోని ఆర్కే కాలనీలో ఏర్పాటు చేసినటువంటి మట్టి వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠ

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**వంగూరు, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య తన స్వంత నిధులు రూ.2లక్షలు వెచ్చించి నిర్మించిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీ వాసులు మండపంలో చిన్న చిన్న ఫంక్షన్స్‌ను చేసుకునే విధంగా నిర్మాణాన్ని చేపట్టారు. అదే విధంగా మిషన్ భగీరథ పైపులైన్స్‌ను ఏర్పాటు చేసేందుకు భూమి పూజను నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూముల్లో రూ.33లక్షల నిధులతో నిర్మిస్తున్న షెటర్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, నాయకులు రాజు, శివశంకర్, మహేష్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## టీపీసీసీ అధ్యక్షుడి నియామకంపై హర్షం

**దేవరకద్ర, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** టీపీసీసీ అధ్యక్షుడుగా మహేష్‌కుమార్ నియామకంపై దేవరకద్రకు చెందిన తెలంగాణ మత్స్య సహకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, రాష్ట్ర బిసి సంఘం నాయకుడు రాజమూరి శ్రీనివాస్ ముదిరాజ్ హర్షం వ్యక్త పరిచారు. దేవరకద్రలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహేష్‌కుమార్‌కు సముచిత స్థానం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహేష్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## జెన్‌కో, గ్రూప్ 4లో మెరిట్ సాధించిన వంగూరు మండల వాసి...

**వంగూరు, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** వంగూరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గుజ్జరి శ్రీనివాస్ కుమార్తె తెజశ్రీ ఈ మధ్య విడుదలైన జెన్‌కో ఫలితాల్లో తెజశ్రీ సత్తా చాటింది. అదే విధంగా టీజీపీఎస్సీలో ఇటీవల విడుదలైన గ్రూపు 4 ఫలితాల్లో మెరిట్ సాధించింది. తెజశ్రీ జెన్‌కోలో ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు.



గుజ్జరి తెజశ్రీ

## బోలెరో వాహనం ఢీకొని చిన్నారి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** బోలెరో వాహనం ఢీకొని చిన్నారి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం సాయంత్రం శ్రీపురం రోడ్డులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన వానరాశి మల్లేష్ జిల్లా కేంద్రంలోని పాపయ్యనగర్ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె కావేరి (4) ఇంటి ముందు ఆడుకుంటుంగా టీఎస్ 31 టీఏ 0850 నెంబర్ గల బోలెరో వాహనం చిన్నారిని ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినది. చిన్నారి తండ్రి మల్లేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.



మృతి చెందిన చిన్నారి

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**అచ్చంపేట, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:** బల్మూర్ గ్రామ సమీపంలో గల ఊర చెరువులో శనివారం ఉదయం ఓ గుర్తు తెలియని (32) సం॥ల వయస్సు గల మహిళ మృతదేహన్ని గ్రామస్తులు గుర్తించారు. పోలీసులకు సమాచారమివ్వడంతో బల్మూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహన్ని చెరువులో నుంచి బయటకు తీయించారు. గత నాలుగైదు రోజుల క్రితం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఓ గుర్తు తెలియని మహిళను చంపి చెరువులో పడేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలి ఒంటిపై నల్లాటి ప్యాంటు, నల్లాటి చుక్కలతో కూడిన లెగ్గిన్ డ్రెస్, కుడిచెయ్యికుకి ఒక గాజు, కాలుకు నల్లటి దారం, గోర్లకు గ్రీన్ కలర్ పెయింట్ పెట్టుకొని ఉందని, ఎవరైన మృతి చెందిన మహిళను గుర్తిస్తే పోలీసులకు సమచారమివ్వాలన్నారు.

## ఎమ్మెల్యే తండ్రికి సంతాపం



నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ తండ్రి, పెద్దలు కీ॥శే జి. కృష్ణారెడ్డి ఇటీవల చనిపోవడంతో కొత్తకోట కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను పరామర్శించి కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొత్తకోట మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు 11 వార్డ్ ఇన్చార్జ్ జెఎం.మీషేక్, రావుల సురేంద్రనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి శేఖర్ రెడ్డి, మదనపురం ఎస్సీ హాస్టల్ వార్డెన్ జి. బెనర్జీ, కొమ్ము సుజ్ఞానం, డాక్టర్ జపాన్, లక్ష్మి నారాయణ, రాములు, జనార్ధన్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## తుంగభద్ర నదిలో గుర్తు తెలియని శవం లభ్యం



తుంగభద్ర నదిలో గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

**అయిజ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేశవరం గ్రామ సమీపంలోని తుంగభద్ర నదిలో ఆదివారం గుర్తుతెలియని శవం లభ్యమయింది. పోలీసుల వివరాల ప్రకారం అందాజా 60 సంవత్సరాల వ్యక్తి తుంగభద్ర నదిలో కొట్టుకొచ్చిన శవాన్ని కేశవరం గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై విజయభాస్కర్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించారు. శవం గుర్తు పట్టని విధంగా మారిపోవడంతో డాక్టర్‌ని పిలిపించి అక్కడనే పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

కార్యదర్శి చంద్రనాయక్, కోశాధి కారి డా. కృష్ణమోహన్, బాలానగర్ యూనియన్ అధ్యక్షుడు, అర్బన్ నాయబ్ తహసిల్దార్ దేవేందర్, ట్రెసా జిల్లా అధ్యక్షులు తహసిల్దార్ చెన్న కిష్టన్న, నాలుగు తరగతి ఉద్యోగులు సంఘం అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వినాయక ఉత్సవాలలో భాగంగా ఈనెల 9న కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా 4వ తరగతి సంఘం ఉద్యోగుల అధ్యక్షులు నరేందర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజావాణికి హాజరైన ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## అందరి చూపు అల్లూరివైపు

**మహ్మదాబాద్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల యువకులు, పెద్దలు, మహిళలు అందరూ కూడా అల్లూరి యువజన సంఘ సభ్యులు వినాయక చవితి పండగ సంబరాలను ఎలా జరుపుకుంటారని ఆసక్తిగా ఎదురుచూస్తారు. ఈ యువకులు ప్రతిష్ఠించే వినాయకుడు కూడా కేవలం మట్టి వినాయకుడినే ప్రతిష్ఠాపించడం గమనార్హం. అలాగే వినాయకుడిని పెట్టిన రోజు నుండి 11వ రోజు వరకు నిత్యాన్నదానం చేస్తారు.



సభ్యులు ప్రతిష్ఠాపించిన మట్టి వినాయకుడు

## కామ్రేడ్ లింగోజిరావు ఆశయాలను కొనసాగిస్తాం

**జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్**

**తెల్కపల్లి, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** కామ్రేడ్ లింగోజిరావు అందించిన ఆశయాలను కొనసాగిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కామ్రేడ్ లింగోజిరావు 11వ వర్ధంతిని తెల్కపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో కామ్రేడ్ లింగోజిరావు స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనివారు మాట్లాడుతూ కామ్రేడ్ లింగోజిరావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కొరియర్‌గా పనిచేసి అనేకసార్లు జైలు జీవితాన్ని గడిపారని అన్నారు. నాగర్‌కర్నూల్ ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. గడ్డంపల్లి గ్రామంలో కూడా 400 ఎకరాలను పేదలకు పంపిణీ చేశారని అన్నారు. లింగోజిరావు తన స్వార్థం కోసం ఎప్పుడు పని చేయలేదని నిరంతరం పేద ప్రజల పక్షాన తుదిశ్వాస ఉన్నంత వరకు పోరాటం చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గోపాస్ లక్ష్మణ్, నాయకులు జగదీష్, రామకృష్ణ, తిరుపతయ్య, జానకిరాముడు, బాలీశ్వర్, బుచ్చన్న, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

## అనుచిత మాటలు మానుకోవాలి

**వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** సెక్రటరీ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలు సీఎం రేవంత్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పి, కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్, సీఎం పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. సునీల్ వాల్మీకి మాట్లాడుతూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన నవగ్రహ యాగం మీద హేళనగా ఎగతాళిగా మాట్లాడడం హిందు వుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయి. కేసీఆర్ ఇది వరకే తెలంగాణ రాష్ట్రం కొరకు, ప్రజా సంక్షేమం కొరకు ఎన్నో యాగాలు హోమాలు నిర్వహించారు, ఇవి ఓర్వలేని బండి సంజయ్ తన దురుసు నోటీతో వాటిని అవమానపరిచారు. కేసీఆర్ తెలంగాణలో యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధి, రాష్ట్రంలో ఉన్న అన్ని గుడిలకు దీప ధూప నైవేద్యం అమలు పరచి హిందుత్వాన్ని అండగా నిలిచారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసిన బండి సంజయ్ కి, రేవంత్ కి ఇంకా బుద్ధి రాలేదు, చట్టాల పట్ల, నాయవ్యవస్థ మీద ఏ మాత్రం అవగాహన, గౌరవం లేని వారికి బీజేపీ కాంగ్రెస్ అధిష్టానాలు కేంద్ర మంత్రి పదవి, సీఎం పదవి ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారు. 16 ఎంపీలు ఇస్తే తెచ్చింది గుండు సున్నా రేవంత్ చెప్పి గాడిద గుడ్డు, అలాగే వీరి వైఫల్యం ఖమ్మం వరదలో మరొకసారి తేలిపోయింది అని అన్నారు. బిఆర్ ఎస్వి కో ఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వాక్యాలు కేసీఆర్ పట్ల చాలా తక్కువ స్థాయి మాటలు మాట్లాడడం జరిగింది. బిఆర్ఎస్ టౌన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ సమావేశంలో వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి, బిఆర్ఎస్వి కో ఆర్డినేటర్ హేమంత్, మైనార్టీ అధ్యక్షులు జోహబ్ హుస్సేన్, బిసి సెల్ అధ్యక్షులు పుష్పక యాదవ్, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, బిఆర్ఎస్ సోషల్ మీడియా యువజన విద్యార్థి విభాగం నుండి రఘు బంగ్లే, మోహన్ కుమార్ యాదవ్, వి విజయకుమార్, అడ్వకేట్ రాజు సాగర్, అలీమ్, తోట శ్రీను, నాగరాజు, లక్ష్మన్న గౌడ్, శివ గౌడ్, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

## ఉపకులాలకు అన్యాయం చేస్తే మరో పోరాటమే

**ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేష్**



అభివాదం చేస్తున్న ఎస్సీ ఉపకులాల పోరాట సమితి సభ్యులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణలో 57 ఉపకులాలను ఏ వర్గం లో చేర్చి ఐదుశాతం రిజర్వేషన్ కేటాయించి, ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, ఉప కులాలకు అన్యాయం చేస్తే మరో పోరాటానికి సిద్ధం అని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాల సుదీర్ఘ పోరాటం వల్లనే సాధ్యం అయిందని, వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ లో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర నరసింహకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దళితుల్లో కులగణన చేపట్టిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, ఎస్సీ ఉపకులాలను మాల, మాదిగ కులాలలో కలవద్దని,ఎస్సీ వర్గీకరణలో 57ఉపకులాలను,ఏవర్గంలో చేర్చి ఐదుశాతం రిజర్వేషన్ కేటా యించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై విధి విధానాలు, రూపొందించేందుకు రిటైర్డ్ జడ్జ్‌తో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, ఉప కులాల కార్పోరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ వెంకటన్న, మాదాసి కురువ, దొంబార దివాకర్, దాసరి నాగరాజు ముదాసరి, రాష్ట్ర కార్యదర్శి కురువ బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కురువ బీమయ్య, గద్వాల జిల్లా రామచందర్, హోలి మాదాసరి, రేణిగుంట పోచప్ప టెక్కలి, చిట్టిమిట్టి గోపాలు బుడగ జంగం, శివప్రసాద్ మితాయల వార్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్‌ని కలిసిన నాయకులు

**గద్వాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** హైదరాబాదు జూబ్లీ హిల్స్‌లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్ దీప్ దాస్ మున్సి, నూతన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లను గద్వాల కాంగ్రెస్ నాయకులు డిఆర్‌శ్రీధర్, మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి, అచ్చన్న గౌడు, మోహన్ రావు, లత్తిపురం వెంకటరామి రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా రాజకీయ పరిస్థితిల గురించి ఆ ఇద్దరు నాయకులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇటీవల గద్వాల కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో పార్టీ వృద్ధి కోసం పాటుపడిన కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా త్వరలోనే ఒక సమావేశం నూతన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అవసరమయితే గద్వాల పరిస్థితులను చక్క దిద్దేందుకు తాను కూడా ఒక సారి గద్వాల సందర్శన చేయనున్నట్లు తెలిపారు. పార్టీ లో సఖ్యత సాధించి రాబోయే పంచాయితి ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశాలు వచ్చేలా కృషి చేద్దామని అన్నారు.



# ఊరూరా కొలువుధీరిన గణనాథులు..

**-సర్వాంగ సుందరంగా గణేశ్ మండపాలు -నిత్య పూజలందుకుంటున్న విఘ్నేశ్వరులు -కోలాటాలు,భజనలు,విద్యుత్ కాంతుల నడుమ వెలిగిపోతున్న గణపతులు**



భూత్పూర్ మునిరంగస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో..



బిజినేపల్లిలో పూజలు అందుకుంటున్న గణనాథులు



పూజలు అందుకుంటున్న గణనాథులు

**భూత్పూర్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా విభిన్న రూపాలతో వెలుగొందిన గణనాథులు శనివారం కొలువుధీరారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుల్ని ప్రతిష్టించేందుకు భక్తులు ముఖ్యంగా యువకులు రు.లక్షలు వెచ్చించి తమ శక్తికొలది గణనాథుల్ని కొనితెచ్చి తమ వాడల్లో ప్రతిష్టించుకుని మంగళకర వాయిద్యా లతో కోలాటాలు,భజనలతో భక్తులు,గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు తమ వీధుల్లో ప్రతిషించారు.21పత్ర,ఫలపుష్పాలతో గణేశులకు ప్రత్యేక పూజలు చేశారు. గణనాథునికిష్టమైన ఉండ్రాళ్లు,పాయసాన్ని నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంచిపెట్టి అన్నదానం నిర్వహించారు. భూత్పూర్ రూరల్,పట్టణ ప్రాంతాలలో గణేష్ ప్రతిష్టా కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరిగాయి.పలు యువజన సంఘాలు, భక్త కమిటీలు వాడవాడలా విగ్రహాలను ప్రతిష్టించారు.మున్సిపాలిటీ పరిధిలో విగ్రహాల ప్రతిష్ట ఎంతో ఆర్భాటంగా,ఎంతో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి భజన భక్త కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడు చూడముచ్చటగా ఉండి పలువురి ఆకట్టుకునే విధంగా కొలువుధీరాడు.భజన భక్తకమిటీ సభ్యులు సత్తూర్ కృష్ణయ్యగౌడ్,గొడుగు మూర్తి,శ్యాంసుందరచారి, సత్తూర్ తిరుపతయ్యగౌడ్,బజార్ పరుశురాం,గడ్డం ప్రేమ్,తిర్లపురం విజయ్ తదితర సభ్యులు గణనాథుని ప్రత్యేక భజనలు,కోలాటాలతో గణేశ్ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దీంతో పాటు మునిరంగస్వామి గర్భగుడి వద్ద కమిటీ సభ్యులచే ఏర్పాటు చేసిన విగ్రహం కమిటీ సభ్యులు మాల విఠల్‌దాస్ వెంకటేష్,శివతో పాటు ఇతర సభ్యులు గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని శివాలయం,శివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం గంభీరంగాచూడ ముచ్చటగా ఉంది. తొమ్మిదో వార్డు బీసీ కాలనీ ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద పెద్దలు,పిన్నలు,మహిళలు,బాలికలు గణేశ్ విగ్రహం ముందు బొడ్డెమ్మలు, కోలాటాలు,నృత్యాలు చేస్తు తమ భక్తిని చాటారు.కాలనీ వాసులంతా గణేశుని ముందు గుమిగూడి కోలాటాలు, భజనలు, బొడ్డెమ్మలతో గణేశ్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.బీసీ కాలనీలో గణేశ్ చవితి రోజున పండుగ వాతావరణం కన్పించింది.బీసీ కాలనీలోని పంచవటి రోడ్‌లో భక్తులు,చిన్నారు లేర్పాటు చేసిన గణేశ్ విగ్రహం చూడముచ్చటగా ఉంది.బీసీ కాలనీలోనే కాలనీవాసులు ఏర్పాటు చేసిన మట్టి గణేష్ విగ్రహం పలువురిని ఆకట్టుకుంది. పట్టణంలో నాల్గోవార్డు ఇందిరానగర్ కాలనీలో కూడా కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మహిళలు, బాలికలు బొడ్డెమ్మలు వేయగా, పురుషులు కోలాటాలతో పాటు గణేశుని స్తుతించే భజనలు చేశారు.పట్టణం లోని బీసీ కాలనీలో ఠాగూర్ మెమోరియల్ విద్యార్థులు ప్రతిష్టించిన బుజ్జి గణేశుడు చూడముచ్చటగా ఉన్నాడు.

**గణేష్ మహారాజ్‌కి జై కొట్టిన ఊరువాడ**

**వివిధ రూపాల్లో భక్తులకు కనువిందు**

**బిజినేపల్లి,సెప్టెంబరు 08 ప్రభాతవార్త :**గణేష్ నవరాత్రోత్సవాలను మండల వ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. ఊరు వాడల్లో శనివారం గణనాథుడి మండపాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వివిధ రూపాల్లో కొలువు దీరిన వినాయకులను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.వినాయకచవితి వేడుకలు ఆదివారం ప్రతిగ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.ఊరు వాడల్లో విభిన్న రూపాల్లో వినాయకుడి విగ్రహాలు మండపాల్లో కొలువుదీరాయి.భక్తులు వినాయకుడిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

**వాడవాడల వెలసిన గణనాథులు**

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** దేవత గణాల్లో ఆద్యుడు, తొలి పూజలు అందుకుంటున్న గణనాథుని ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. మండలంలోని ఆయా స్థానిక దేవాలయాలు, పలు కాలనీలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణనాథులను నెలకొల్పారు. అందంగా అలంకరించిన మండపాలలో వివిధ రూపాలలో గణనాథుని నెలకొల్పి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలో 91 చోట్ల గణనాథులను నెలకొల్పినట్లు పోలీస్ శాఖ తెలిపారు. పోలీస్ శాఖ నిబంధనల మేరకు నిర్వాహకులు నడుచుకోవాలని విద్యుత్ పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా నిర్వాహకులు జాగ్రఐదవ వార్డులో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద నిర్వాహకులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మహిళలు బొడ్డెమ్మలతో ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ప్రతిరోజు గణేశుడి భక్తి గీతాలతో భక్తి భావంతో గ్రామాలు మునిగి తేలుతున్నాయి.

**కొలువుదీరిన గణనాథులు**

**లింగాల, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని వాడ వాడలా శనివారం గణనాథులు కొలువుదీరాయి. మండలంలోని పలు గ్రామాల్లో విభిన్న రూపాల్లో గణనాథులు కొలువుదీరాయి. ఈ సందర్భంగా భక్తులు విఘ్నేశ్వరుడి ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

**లింగాల 13వ వార్డుకు విగ్రహదాత:** నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు తన సొంత ఖర్చులతో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణఆదేశాల మేరకు లింగాల మండల కేంద్రంలోని 13వ వార్డుకు విఘ్నేశ్వరుడిని ఇప్పించి దాతగా నిలిచాడు.

**వినాయక పూజలో పాల్గొన్న**

**గుంజు స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షుడు**

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరికివీడు గ్రామంలో గల వినాయక విగ్రహానికి మండల గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పెరికివీడు రమేష్ ముదిరాజ్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో సమృద్ధిగా వర్షాలు కురిసి పచ్చని పంటలు పండాలని రైతులంతా



ఠాగూర్ స్కూల్ విద్యార్థులు ప్రతిష్టించిన బుజ్జి గణేశుడు

సంతోషాలతో ఉండాలని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నాడు. ప్రతి సంవత్సరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల దగ్గర పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**దేవరకద్రలో సహజసిద్ధ గుండుగణపతికి భక్తుల పూజలు**

**దేవరకద్ర,సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** దేవరకద్రలో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సహజసిద్ధంగా బండరాయిపై కొలువుదీరిన గుండు గణపతికి శనివారం పట్టణప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో ఈ గుండుపై ఈ వినాయకుడి విగ్రహాన్ని ఎవరు చెక్కారో తెలియదు. అయితే గత కొన్నేళ్ళుగా ప్రతి ఏడాది ఈ గుండుగణపతికి భక్తులు వినాయకచవితి రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ భక్తులు పూజలు నిర్వహించారు. సింధూరంతో స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాదపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి**

**తొలిపూజా కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**బాలానగర్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా వినాయకుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ వినాయకుని తొలిపూజ కార్యక్రమం నిర్వహించారు. దత్తాత్రేయ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని వినాయకునికి ప్రత్యేక తొలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సర్వ విఘ్నాలను తొలగించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలిపూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికి అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఘనంగా వినాయక చవితి**

**వాడ వాడలో కొలువుదీరిన గణనాథులు**

**తెల్కపల్లి, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో శనివారం, ఆదివారం వినాయక చవితి పర్వదిన ప్రారంభ ఉత్సవాలు రెండు రోజులుగా ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మండలకేంద్రంతో పాటు గ్రామాలలో, కాలనీలలో గణనాథుని విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మండల కేంద్రంలో రవీంద్రనాథ్ ఠాగూర్ బృందం ఆధ్వర్యంలో గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా బ్యాండ్ మేళాలతో మండల, గ్రామాల పుర వీధుల్లో ఉత్సాహంగా గణపతి బప్పామోరాయి అంటూ నినాదాలు చేస్తూ గణపతి విగ్రహాలను తీసుకువెళ్లి మంటపాలలో ప్రతిష్టించారు. ప్రజలు తమ ఇళ్లలో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నోములు ఉన్నవారు నోములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాలలో నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు, అన్నదానం వితరణ చేశారు. వినాయక చవితి ఉత్సవాలలో పెద్దలు, పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మట్టి గణపతికి ప్రత్యేక పూజలు**

**33,34వవార్డ్ కౌన్సిలర్స్, బండల పద్మావతి, బండల పాండు,**

**గద్వాల టౌన్ బిజెపి పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు**

**గద్వాల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డులో మద్రాస్ పేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని ఆదివారం 33,34 వ వార్డ్ కౌన్సిలర్స్ బండల పద్మావతి గద్వాల టౌన్ బిజెపి పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు, బండల సాండు హాజరై మట్టి వినాయకునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి ఆశీస్సులు పొందటం జరిగిందని మాజీ చైర్మన్ బండల పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా సకల విఘ్నాలు తొలగించే ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించి గద్వాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని వినాయకుడిని వేడుకున్నట్లే తెలిపారు. అనంతరం బండల పద్మావతి వెంకట్రాములు, బండల పాండు కీ మద్రాస్ పేట యూత్ సభ్యులు వారికీ మెమోంట్ ను ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పెద్ద అగ్రహారంలో చిన్నారులు ఏర్పాటు చేసిన గణపతికి పూజలు చేసిన దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్రాస్ పేట యూత్, ఫ్యామిలీ ఫ్రెండ్స్ సభ్యులు మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**ఊరురా పూజకు కొలువుదిరిన గణనాథులు..**

**భక్తిశ్రద్ధలతో యువత మహిళలు పూజలు..**

**ఇటిక్యాల సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఊరురా గణనాథులు మండపాలలో పూజకు కొలువుదీరారు. భక్తిశ్రద్ధలతో మండపాలలో కుల మాతాలకు అతీతంగా యువత. మహిళలు చిన్న పిల్లలు పెద్దలు తేడా లేకుండా గణనాథులకు పూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఏ గ్రామంలో చేసిన ఏ కాలనీలో చూసిన యువత ఆధ్వర్యంలో గణనాథులను మండపాలలో పూజకు గణనాథులు కొలువుదీరించారు. మండల పరిధిలోని గ్రామాలలో మండపాల దగ్గర నిమజ్జనం చేసే వరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే స్థానిక ఎస్ఐ వెంకటేష్ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. మండల పరిధిలోని కొండేరు గ్రామంలో గణేష్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రభుత్వ



విగ్రహదాత సోమనాద్రి ఆయన సతీమణి ని సన్మానించిన యువత



బిజెపి నాయకులకు సన్మానం చేస్తున్న యువకులు



రాంపూర్‌లో విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న చిన్నారులు



కోయిలకొండలో పూజలు అందుకుంటున్న గణనాథులు



దేవరకద్రలో గుండుగణపతికి పూజలు చేస్తున్న భక్తులు



పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



వినాయకుని వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పాఠశాల దగ్గర పూజకు కొలువుదీరిన గణనాథుని ఆదే గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి దాతగా విగ్రహాన్ని ఇప్పించారు.ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ యూత్ కమిటీసభ్యులు విగ్రహదాత పోతురాజు సోమనాద్రి ఆయన సతీమణి హరితలను శాలువా పూలమాలతో సన్మానించారు. వారికి గణేష్ యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

**మండపాలలో కొలువుదీరిన గణనాథులు**

**దేవరకద్ర,సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** దేవరకద్ర,కౌకుంట్ల మండలాల్లోని వివిధ గ్రామాలలో శనివారం రాత్రి గణనాథులు కొలువుదీరారు.ఈసందర్భంగా వినాయకుల మండపాలను నిర్వాహకులు పోటాపోటీగా అలంకరించారు. కొలువుదీరిన గణనాథులకు భక్తులు భక్తి శ్రద్ధలతో వివిధ పూజలు నిర్వహించారు. దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని విగ్నేశ్వరుడి ఆలయంలో ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వమించారు. అర్చకుడు హరిశంకర్‌శర్మ ఈ పూజా కార్యక్రమంలో దేవ స్థానం చేర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి,మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల రాణిలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**దేవరకద్ర పట్టణంలోని వివిధ వాడల్లో...**

దేవరకద్రలోని తీగలపప్కకట్ట,కుర్వగేరి,రైల్వేస్టేషన్, తెల్గువాడ,ఆంజనేయస్వామి దేవస్థానం,కొత్తబస్టాండు,పోస్టాఫీస్ తదితర ప్రాంతాలలో వినాయకులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఐ నాగన్నతో ప్రజాప్రతినిధులు,నాయకులు తదితర గ్రామపెద్దలు వినాయకుల మండపాల వద్ద పూజలు నిర్వహించారు. ఆలాగే మండలంలోని వివిధ గ్రామాలలో కూడ వినాయకులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గోపన్‌పల్లిలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గోపన్‌పల్లిలో వినాయకుడి పూజలు చేస్తున్న



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా గణనాథుల ప్రతిష్ట

వెల్దండ, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వినాయక చవితి పర్వదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో ప్రతిష్టించిన మట్టి గణపతి వద్ద వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడిచి అధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తాటికొండ కృష్ణారెడ్డి, హన్మంతునాయక్, వై.శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రమణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, తంబాలు, కృష్ణ, మదన్‌గౌడ్, శివకుమార్, శ్రీశైలం, జంగయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న నాయకులు, జడ్జిలు

## పద్మావతి కాలనీలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**జడ్చర్ల, సెప్టెంబరు 08 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని పద్మావతి కాలనీలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీవాసులు 20 మందికిపైగా ముగ్గుల పోటీల్లో పాల్గొనగా మొదటి బహుమతి రాగసుధ శ్రీలత, రెండో బహుమతి శారద శ్రావణి, మూడవ బహుమతి తేజ, కన్సొలేషన్ బహుమతి వైభవి గెలుపొందారు. బహుమతులు సీనియర్ నాయకుడు బాదేపల్లి రంజిత్‌బాబు, కన్సొలేషన్ బహుమతులు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ స్పాన్సర్లుగా వ్యవహరించినట్లు నిర్వాహకులు తెలిపారు. అందరిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి మహ్మద్‌లు అందజేయనున్నట్లు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ తెలిపారు. జడ్జిలుగా అక్షర హైస్కూల్ డైరెక్టర్ రేణుక, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితిరెడ్డి వ్యవహరించారు. అదేవిధంగా కాలనీలో వినాయకుడి లడ్డుకు ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి ఏటా లడ్డు సైజును పెంచుతూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా దాచేపల్లి చంద్రయ్య, వినాయకుడి వద్ద 150 కేజీల అతి భారీ లడ్డును ఏర్పాటు చేశారు. లడ్డు వేలం పాట కూడా భారీ మొత్తంలో జరగడం, ప్రతిరోజు కాలనీ వాళ్లందరు కలిసి పాల్గొనేలా వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం కాలనీ వాసుల ప్రత్యేకత

## కనీస వేతనాన్ని అందించాలి

మక్తల్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త : రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వకుండా వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం అన్నారు. మక్తల్‌లో ఆదివారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగ, కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 13 వరకు కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి సెప్టెంబర్ 20 నుండి 25 వరకు మండల కేంద్రాల్లో సదస్సులు, రిలే దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే సెప్టెంబర్ 25న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజు, జోషి, కాశినాథ్ పాల్గొన్నారు.

## నేడు మక్తల్‌లో సైక్లింగ్ పోటీలు

**మక్తల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మక్తల్‌లో పట్టణంలోని మిని స్టేడియం గ్రౌండ్‌లో మహిళలకు, బాలికలకు స్పీడ్ సైక్లింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం తెలిపారు. ఆదివారం మక్తల్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన బాలికలను ఈ నెల 13 నుండి 15 వరకు నిజామాబాద్‌లో జరిగే రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల మహిళలు, బాలికలు 19 సంవత్సరాలు పైబడిన వారికి 20 కి.మీ., 19 సంవత్సరాలలోపు వారికి 15 కి.మీ, 16 సంవత్సరాలలోపు బాలికలకు 10 కి.మీ. రోడ్ స్పీడ్ సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ఆసక్తి గల బాలికలు బోనఫైడ్, ఆధార్ కార్డుతో ఈ నెల 9న ఉదయం 10 గం.లకు మక్తల్ స్టేడియం గ్రౌండ్‌లో హాజరు కావాలని ఆయన తెలిపారు. నిజామాబాద్‌లో జరిగే సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలలో దక్షిణ భారతదేశానికి చెందిన రాష్ట్రాలు కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవుల బాలికలు పాల్గొంటారని తెలిపారు. సైక్లింగ్ పోటీలలో పాల్గొనే బాలికలు సొంత సైకిల్‌తో హాజరు కావాలని పోటీలలో గెలుపొందిన వారికి మనీ ప్రైజ్‌తో పాటు బహుమతులు అందజేస్తారని తెలిపారు. సమావేశంలో పీఈటీలు బి.రూప, అమ్రేష్, రమేష్, శివశంకర్, దామోదర్ పాల్గొన్నారు.

## దాయాదుల దాడి : ఇరువురికి తీవ్రగాయాలు

**భూత్పూర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దాయాదుల దాడులు, ఘర్షణలో ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం అన్నాసాగర్ గ్రామానికి చెందిన బొక్క ఆశన్న, బొక్క అంజనేయులు ఆదివారం ఉదయం తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లారు. మధ్యాహ్నం అయినప్పటికి ఇంటికి తిరిగి రాకపోవడంతో వారి కుమారుడు బొక్క మధుసూధన్ ఆయన బావ కురుమూర్తితో కలిసి వాకబు చేసేందుకు గ్రామ శివారులో హస్నాపూర్‌కు సమీపంలోని తమ పొలంలో బొక్క ఆశన్న, పెద్దనాన్న బొక్క అంజనేయులు తలకు, మొఖాలకు తీవ్రగాయాలు, రక్తస్రావాలతో పడిఉన్నారని, ఏం జరిగిందన్న విషయాన్ని బొక్క అంజనేయులును అడుగగా జరిగిన వృత్తాంతాన్ని తన తమ్ముని కుమారుడైన మధుసూధన్‌కు వివరించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. తమపై తమ దాయాదులైన బొక్క నరే, శంకర్, రాఘవేందర్, బొక్క కృష్ణయ్య, బొక్క పెద్ద కృష్ణయ్య, బొక్క రామకృష్ణ, రామాంజనేయులు, రాచాల అంజనేయులు, బొక్క వీరన్న అల్లుళ్లు, బామర్ధులు, బొక్క రామకృష్ణ, బొక్క నర్సింహులు వారి కుమారులు అందరూ కలిసి ముకుమ్మడిగా బొక్క ఆశన్న, బొక్క అంజనేయులపై పాతకక్షలు, పొలం తగాదాలు మనస్సులో పెట్టుకుని ఇరువురిపై మూకుమ్మడి దాడికి పాల్పడినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన వీరిని జిల్లా దవాఖానకు తరలించారు. బొక్క మధుసూధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడికి అభినందనలు

**గద్వాల, సెప్టంబర్ 8 ప్రభాతవార్త :** నూతన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను గద్వాల జడ్పీ మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్యలు మంగళవారం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల నూతన పీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్‌ను ఏఐసిసి నియమించడంతో మంగళవారం ఆయనను మర్యాద పుర్వకంగా కలిసినట్లు సరిత తిరుపతయ్యలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని ఏఐసీసీ సౌత్ ఇండియన్ కమ్యూనికేషన్స్ చైర్మన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం రాజీవ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు.



పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య దంపతులు

## గుప్తనిధుల కోసం తవ్వకాలు

**బాలానగర్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మపల్లి గ్రామంలో గల లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు రంగంలో దిగి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన 10 మందితో పాటు రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన మరో వ్యక్తిని అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు.

# నా మీద బురదజల్లే ప్రయత్నం సరికాదు..

- నా వ్యాపారాలన్నీ నిబంధనల ప్రకారమే ఉన్నాయి
- ఆధారాలుంటే ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిరూపించాలి
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డి అల్లుడు విష్ణు, బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నా మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు..నేను చేసే వ్యాపారాలన్నీ భూములకు సంబంధించి అన్నీ క్లియర్‌గా ఉన్నాయని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అల్లుడు విష్ణు అన్నారు. జడ్చర్లలోని మాజీ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భూలావాదేవీలన్నీ నిబంధనల ప్రకారమే చేశానని, ఒకవేళ ఏమైనా ఆయన దృష్టికి వస్తే తనకు చెప్పాలని, నిరూపించాలన్నారు. కానీ ఇష్టారీతిగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రస్తుత దవాఖానకు రోడ్డు కావాలని అప్పుడే ఇవ్వమని అడిగారని తాము ఇస్తామని చెప్పామని కానీ ఎన్నికల కారణంగా రోడ్డు పనులు కొంత ఆలస్యం జరిగిందని తాము ఇప్పుడు కూడా రోడ్డు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజా సేవలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని విష్ణు స్పష్టం చేశారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాలాది రామ్మోహన్ మాట్లాడుతూ మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డిపై, ఆయన అక్క కొడుకు విష్ణుపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కొన్ని ఆరోపణలు చేయడం జరిగిందని, అందులో వాస్తవం లేదన్నారు. 149/1 సర్వే నెంబర్‌లో మశ్చేందర్ నాథ్ మాజీ ఆర్మీ అధికారికి కేంద్ర ప్రభుత్వం 3ఎకరాల స్థలం కేటాయించిందని, అయితే అదే సర్వే నెంబర్‌లో ప్రస్తుతం కల్వకుర్తి రోడ్డు రావడంతో రోడ్డుకు ఇటు కొంత అటు వైపు కొంత పొలం పోగా మిగిలిన 22గుంటల పొలం మశ్చేందర్ చనిపోవడంతో తన భార్య సుమిత్రా దేవి పేరుపై విరాసత్ చేయడం జరిగిందని తెలిపారు. ఆమె నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారి యాదిరెడ్డి మామ లక్ష్మారెడ్డి పేరుపై 19గుంటల పొలాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. యాదిరెడ్డి మామ నుంచి విష్ణు 500గజాల జాగాను కొనుగోలు చేశారని, మళ్లీ విష్ణు, ఆయన స్నేహితుడు రవియాదవ్ కలిసి 743గజాలు కొనుగోలు చేశారని, ఇదంతా పక్కాగా కొనుగోలు చేసిన పొలమే అని స్పష్టం చేశారు. 149సర్వే నెంబర్‌లో ప్రభుత్వం భూమి ఉందని, రంగారెడ్డి గూడెం సూరయ్య, రంగారెడ్డిగూడెం జంగయ్య, రంగారెడ్డి గూడెం కృష్ణయ్య, సుక్కమ్మ అనే వ్యక్తులకు ప్రభుత్వం 3ఎకరాల 24గుంటల పొలాన్ని అసైన్డ్ చేయడం జరిగిందన్నారు. తదుపరి ఎన్‌వోసీలు ఇవ్వడంతో అమ్ముకోవడానికి అవకాశం ఉండడంతో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు డి కృష్ణయ్య విష్ణును ఆయన మిత్రులను సంప్రదించి పొలానికి సంబంధించి ఎన్‌వోసీ వస్తుందని, క్లియరెన్స్ చేసి ఇస్తామని చెప్పడంతో వారు ముందుకు వచ్చారని అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కాకపోవడంతో తాము ఇచ్చిన డబ్బులు వాపస్ ఇవ్వాలని కోరారని అది అంతటితో నిలిపిపోయిందని పేర్కొన్నారు. అదే సమయంలో అప్పటి జడ్చర్ల శాసన సభ్యులు లక్ష్మారెడ్డి జడ్చర్లలో దవాఖాన కట్టడానికి స్థలం కోసం చూస్తున్నారని, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అదే సమయంలో వారిని ఒప్పించి నష్టపోకూడదని తన సొంత డబ్బులు చెల్లించి సూరయ్య ఎకరా 7గుంటలు, సుక్కమ్మ, కృష్ణయ్య కలిపి ఎకరా 8గుంటల పొలాన్ని తాసిల్దార్‌కు రిటర్న్ చేయించాడని తెలిపారు. అదే భూమిని తాసిల్దార్ కార్యాలయం నుంచి ప్రభుత్వ దవాఖానకు కేటాయించడం జరిగిందని ఇందులో ఎక్కడా ఎలాంటి అపోహలకు, తావు లేదని అన్ని రికార్డులు పక్కాగా ఉన్నాయన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో ప్రస్తుతం నిర్మించిన దవాఖాన రాజాపూర్, మిడ్జిల్, జడ్చర్ల, ఊర్కొండ ప్రజలకు చాలా అనువుగా ఉందని, బాలానగర్ వారు షాద్‌నగర్‌కు, నవాబుపేట వారు మహబూబ్‌నగర్ వెళ్లడానికి అనుకూలంగా దగ్గరగా ఉందని తెలిపారు. దవాఖాన విషయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలు నిరాధారమైనవన్నారు. దవాఖాన అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పడం, ఆయన రోడ్డు ఏర్పాటు చేస్తానని చెప్పడం, వైద్యులను నియమిస్తానని చెప్పడాన్ని తాము స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో కౌన్సిలర్ నందకిషోర్, బీఆర్ఎస్ నాయకులు ఇంతియాజ్ ఖాన్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విష్ణు, చిత్రంలో రామ్మోహన్, బీఆర్ఎస్ నాయకులు

# పాలమూరుకు ఖోఖో అకాడమీ తెస్తాం

**ఉమ్మడి జిల్లా ఖోఖో క్రీడా సంఘం అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్**

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 08 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి ఖోఖో అకాడమీ తీసుకురావడానికి కృషి చేస్తామని మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో సంఘం, అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవనంలో సర్వసభ్య, ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఖోఖో క్రీడా సంఘము అధ్యక్షుడిగా మరోసారి ఒబేదుల్లా కొత్వాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమానికి రాష్ట్ర ఖోఖో సంఘం ప్రతినిధిగా వేల్పుల కుమార్ ఎన్నికల అధికారిగా పవన్‌కుమార్‌రెడ్డి, రైల్వే టీం ఖోఖో శిక్షకులు నరేష్ పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా జిప విలియం, కోశాధికారిగా మధుకుమార్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్వాల్ మాట్లాడుతూ ఖోఖో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా తాను దాదాపు 27 సంవత్సరాలు కొనసాగుతున్నానని మరోసారి ఎన్నుకోవడంతో కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రంలో రాష్ట్ర, జాతీయస్థాయి ఖోఖో పోటీలు నిర్వహించడానికి, జిల్లా కేంద్రానికి ఖోఖో అకాడమీ తేవడానికి కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా వివిధ నాగర్‌కర్నూల్ జిల్లా నుండి 20 మంది, నారాయణపేట జిల్లా నుండి 15 మంది, వనపర్తి జిల్లా నుంచి పదిమంది, గద్వాల నుంచి 15 మంది సీనియర్ క్రీడాకారులు వ్యాయామ, విద్యా ఉపాధ్యాయులతో పాటు దాదాపు 90 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు.



ఖోఖో ఉమ్మడి జిల్లా సంఘం సభ్యులతో అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్

## సభ్యత్వ నమోదుఓ చురుగ్గా పాల్గొనాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి**

**గద్వాల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి మోర్చాల సభ్యత్వాలను పెద్ద ఎత్తున పెంచాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి అన్నారు. గద్వాల పట్టణం లోని డీకే.బంగ్లాలో సంయుక్త మోర్చాల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న మండలాల, జిల్లా అధ్యక్షులు, పదాధికారులు, రాష్ట్ర నాయకులు అందరూ కలిసి ప్రతి జిల్లా మోర్చా నుండి 5వేలకు తగ్గకుండా సభ్యత్వం నమోదు చేయాలన్నారు. ఏడు మోర్చాలు కలిపి 35000 సభ్యతాల టార్గెట్ పూర్తి చేయాలని, రేపటి నుండి జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో సభ్యత్వం ప్రారంభమవుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, నాగర్‌కర్నూల్ పార్లమెంటుకు పోటీ చేసిన అభ్యర్థి భరత్ ప్రసాద్ హాజరుకానున్నారన్నారు. మోర్చాల బాధ్యత నమోదు కార్యక్రమం మండలంలోని 13 మండలాలు నాలుగు మున్సిపాలిటీలు ఒక్కొక్క మోర్చా ఒక్కొక్క రోజు ఒక మండలం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, కౌన్సిలర్ కుమ్మరి శ్రీను, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతీ ఉన్నారు.



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి



పాఠశాల అదనపు గదులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

## అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ

**అమరచింత సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి ఆదివారం మఖ్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, పీసీసీ రాష్ట్ర అధికారి ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ తో కలిసి పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యాభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి 40 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. పాఠశాల గదులను నాణ్యతగా పనులు చేపట్టాలని ఆయన అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నియోజకవర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులలో 30 శాతం నిధులను పాఠశాల అభివృద్ధి కోసం కేటాయిస్తానని అన్నారు. అమరచింత మండలంలోని అన్ని పాఠశాలల అభివృద్ధి కోసం 16 లక్షల నిధులతో అభివృద్ధి చేశానని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పెండ్లింగ్లో ఉన్న భోజనశాల భవనాన్ని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమరచింత మండలంలో బీడీ కార్మికులు వ్యవసాయ కార్మికులు చేనేత కార్మికులు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నజీబ్, వైస్ చైర్మన్ జిఎస్ గోపి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నోనిపల్లి గ్రామస్తులను కాపాడుకుంటా..

(మొదటి పేజీ తరువాయి)

కలుగుతందని గతంలో మీకు ఆర్ అండ్ ఆర్ సెంటర్ ని ఏర్పాటు చేసి మంచి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నా ! రిజర్వాయర్లు దాదాపుగా 70 శాతం పూర్తయినది ఇప్పుడు అకాల వర్షం కారణంగా గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీళ్లు రావడంతో ప్రజలకు ఇబ్బందిగా కలుగుతంది కాబట్టి ప్రతి ఒక్కరు కచ్చితంగా గ్రామాన్ని ఖాళీ చేసి నూతనంగా నిర్మాణం అవుతున్న ఆరె, ఆరె సెంటర్లో వెళ్లాలని కోరారు. చిన్నోనిపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని షిఫ్ట్ ఇన్ చార్జెస్, ఇల్లులు, పట్టాలు ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేస్తాం. అదేవిధంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సహాయాన్ని కూడా అందజేసే విధంగా కృషి చేస్తానని ఆర్ అండ్ ఆర్ సెంటర్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో నీరు విద్యుత్, సరఫరాను కల్పిస్తామన్నారు. ఆలూరులో ఆర్ఎంఆర్ సెంటర్‌ను ఏ విధంగా చేయడం జరిగిందో అదే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి ఆర్ అండ్ ఆర్ సెంటర్ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రెండు మూడు నెలల్లో చిన్నోనిపల్లి గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి విధంగా కృషి చేస్తూ ప్రతి ఒక్కరికి ఇండ్లను ఇళ్ల పట్టాలను అందించే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని భరోసానిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు దేవేందర్, భగీరథ వంశీ, వీరేష్, సెడ్రిక్, ముని చంద్ర గౌడ్ పాల్గొన్నారు.



చిన్నోనిపల్లి గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేబండ్ల

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 3600 కోట్ల నిధులను వెచ్చించిందని ఎందుకు గాని రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి నష్టపోయిన వారిని ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు సర్వేలు పూర్తి చేసి వరద నష్టం వివరాలను తక్షణమే ప్రభుత్వానికి అందజేసే విధంగా జిల్లా కలెక్టర్లు స్థానిక అధికారులను ఆదేశించారు. ఎంపీ సూచించారు. ఖానాపురం గ్రామంలో వరదల్లో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని ఎంపీ ముందు బాధిత రైతులు వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే 3600 కోట్ల నిధులను వెచ్చించిందని మరిన్ని నిధులను అందజేసేందుకు సిద్ధంగా ఉందని ఎందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సహకరించి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన బాధితులను కూడా ఆదుకునేందుకు స్థానికి రెవెన్యూ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వేలు పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వరదల్లో నష్టపోయిన రైతులు మనోధైర్యం కోల్పోకుండా అధికారులకు తమ వివరాలను అందజెయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో సర్వే జరిపించకపోవడం పట్ల అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓవైపు వరదల్లో నష్టపోయిన బాధితులు లబోదిబోమంటుండగా స్థానిక అధికారులు సర్వేలు చేయించడంలో అలసత్వం ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక యంత్రాంగం నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు తక్షణమే నివేదికలు సిద్ధం చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్పర్సన్ లోక్నాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు అశ్విని, కుమార్, రాజు, సద్దుల వెంకట రాములు, ఎల్లన్న, మనోహర్ పాల్గొన్నారు.



జీఎంఆర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు కసిరెడ్డి, రాజేశ్‌రెడ్డి

## ఎమ్మెల్యే జీఎంఆర్‌కు పరామర్శ

కల్వకుర్తి, చిన్నచింతకుంట, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి (జి.ఎం.ఆర్) తండ్రి జి.కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి స్వగ్రామమైన దేవరకద్ర మండలం దమగన్నపూర్ గ్రామంలోని ఆయన నివాసంలో ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు కలిసి జి.కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సహచర ఎమ్మెల్యేను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, డోకురు ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కూలిన పెంకుటిల్లు

వెల్దండ, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో రజియాబేగం పెంకుటిల్లు వర్షానికి కూలిపోయింది. ఇంట్లో ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఘటన స్థలాన్ని తహసీల్దార్ రవికుమార్ పరిశీలించి రజియాబేగంతో మాట్లాడి అధైర్య పడకుండా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రమాదభరితంగా ఉన్న మట్టి ఇండ్లు, పెంకుటిండ్లలో ఉండకూడదని, ఎవరైన గ్రామస్తులు నివసిస్తుంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.

## రెండు వాహనాలు ఢీః చిన్నారి మృతి

**వనపర్తి రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణంలోని రాజనగరం సాయిబాబా గుడి సమీపమున టవేరా వాహనం, కారు ఢీకొని ఒక చిన్నారి మృతి చెందింది. రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వివరాలు ప్రకారంగా మణిగిల గ్రామానికి చెందిన మందడి శీను వయసు 45 వనపర్తి నుంచి రాజనగరం రోడ్డు నుండి పెద్దమందడి వెళ్తుండగా ఆగి ఉన్న కార్ ఢీ కొట్టాడు, మృతుని తండ్రి విబాస్, జార్ఖండ్ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి వనపర్తి పట్టణంలో ఎస్బిఐ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ జీవనం గడుపుతున్నాడు, పండగ సందర్భంగా అయ్యప్ప స్వామి గుడికి కుటుంబ సమేతంగా దర్శనానికి వెళ్లగా ఆగి ఉన్న కారు ను ఢీ కొట్టాడు. కారులో ఉన్న అపర్ణ వయసు 4 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందింది, ఢీ కొట్టిన టవేరా వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## బాధితులకు అండగా ఉంటాం..

**తాసిల్దార్‌తో కలిసి కూలిపోయిన ప్రహరీని పరిశీలించిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ లక్ష్మీ**

**జడ్చర్ల, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :** భారీ వర్షాలకు కూలిపోయిన ఇండ్ల వివరాలు సేకరించి ప్రభుత్వానికి తెలిపి సాయం అందేలా చూస్తామని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు హౌసింగ్‌బోర్డు కాలనీలో గుట్టపై నిర్మించిన ఇండ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రహరీ కూలిపోయాయి. ఈమేరకు తాసిల్దార్ సత్యనారాయణరెడ్డితో కలిసి కూలిన ప్రహరీని పరిశీలించారు. జేసీబీ సాయంతో మట్టిని తొలగించారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామని బాధితుడు బాలాజీనాయక్‌కు భరోసానిచ్చారు. వారివెంట వార్డు ఆఫీసర్ నందకిషోర్ ఉన్నారు.

## మునగాలలో ఉచిత వైద్య శిబిరం

**ఇటిక్యాల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులతో మునగాల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మా శారద హాస్పిటల్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోలి స్టిక్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో డాక్టర్లు కొప్పుల రాజశేఖర్ రెడ్డి కొప్పుల శైలజ, డా.వేద ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 370 మందికి పైగా జ్వరం, దగ్గు, వాంతులు, విరేచనాలు, కాళ్లనొప్పులు, కడుపునొప్పి, తదితర సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అదే విధంగా 280 మందికి పైగా వివిధ రకాల ఉచిత పరీక్షలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచు కొప్పుల జయలక్ష్మి, లక్ష్మీనారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేసినందుకు డాక్టర్లకు, సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచు కొప్పుల జయలక్ష్మి నారాయణరెడ్డి, మునగాల గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న మా శారద హాస్పిటల్ వైద్యులు